



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

# గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 12 నవంబర్ 2025 పేజీలు 8




జూబ్లీహిల్స్‌లో ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్







జూబ్లీహిల్స్‌లో ఓటు వేసిన బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి

జూబ్లీహిల్స్, మేజర్, న్యూస్:

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీ. నవీన్ యాదవ్ మంగళవారం తన ఓటు హక్కును వినియో గించారు.. కుటుంబ సభ్యులతో కలిసి వెంకటగిరి నాసర్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు వేశారు. ఉదయం నుంచి బైక్ పై స్వయంగా తిరుగుతూ పలు పోలింగ్ కేంద్రాలను నవీన్ యాదవ్ సందర్శించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు.

"ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యం. జూబ్లీహిల్స్ అభివృద్ధి తీరు ప్రజలే నిర్ణయిస్తారు. అందరూ అధిక సంఖ్యలో బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించాలని కోరుతున్నాను" అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా, సుస్థిరంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజల ఆశలు, సమస్యలను పరిష్కరించే అభివృద్ధి పరిపాలనను అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు నవీన్ యాదవ్ తెలిపారు.

## ఐసిసిసి నుంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిని పరిశీలించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూబ్లీహిల్స్ ఉప ఏన్నికను పురస్కరించుకుని మంగళవారం బంజారహిల్స్ రోడ్డు నెం. 12లోగల ఐసిసిసినుంచి నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఉప ఏన్నికల పోలింగ్ సరళిని ప్రత్యేకంగా పరిశీలించారు. అదేవిధంగా డ్రోన్స్‌ద్వారా పోలింగ్ స్టేషన్లవద్ద ఏన్నికల పరిస్థితిని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఏన్నిక పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగిందని, ప్రజలుకూడా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలవద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టినట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గం అంతటా మొత్తం 900 సి.సి.టి.వి. కెమెరాలద్వారా పోలింగ్ స్టేషన్లను ఐసిసిసినుంచి రియల్ టైమ్ మానిటరింగ్ చేసినట్లు ఆయన తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా ఈ ఏన్నికకు డ్రోన్ టెక్నాలజీద్వారా ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. కేంద్ర ఏన్నికల సంఘం ఆదేశాలమేరకు మొత్తం 150 డ్రోన్ కెమెరాలను ఉపయోగించినట్లు ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరడం జరిగిందన్నారు.

## ఆదర్శనీయం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం

–జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్య వైతాళికుడు మౌలానా అబుల్ కలాం అజాద్ జీవితం ఎంతో ఆదర్శనీయమని జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి అన్నారు. అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు,సిబ్బందితోకల్సి అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా వైతాళికుడైన ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆజాద్ విద్యా సంస్కరణలు నేటికి ఆదర్శనీయమని,దేశంలోని విద్యాభివృద్ధికి బాటలు వేసిన మొదటి దేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్అని ఆయన మహోనియా సేవలను కొనియాడారు. జర్నలిజంలో ఆపార అనుభవంతో ఉర్దు పత్రికను నెలకొల్పి సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటి దీపోత్సవం...



శ్రీనగర్ కాలనీ మహిళా సమాజం పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన హీరో గోపీచంద్.



# డ్రగ్స్‌పై నియంత్రణ కొరకు ఎస్ఐ శ్రీనివాస్‌కు వినతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో పెరుగుతున్న గంజాయి, డ్రగ్స్ బెల్ట్ షాప్ ల నియంత్రణ కొరకు తగిన చర్యలు చేపట్టాలని మంగళవారం నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ శ్రీనివాస్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని నిజాంపేటలోని వివిధ కాలనీలలో సాయంత్రం నుండి రాత్రి సమయంలో వివిధ కాలనీలలో అక్రమంగా వెలిసిన బెల్ట్ షాపుల వద్ద నుండి మద్యం సేవించడమే కాకుండా ఈ మధ్యకాలంలో గంజాయి, డ్రగ్స్ కూడా విచ్చలవిడిగా విక్రయాలు పెరుగుతూ ఉన్నాయి అనడానికి ఈ మధ్యకాలంలో జరుగుతున్న వివిధ సంఘటనలే నిదర్శనమని అన్నారు. ఈ మధ్య కాలంలోనే గంజాయి మత్తులో యువత జగద్గిరిగుట్టలో హత్యలకు కూడా పాల్పడుతున్నారన్న విషయం మనందరికీ తెలిసిందని, గంజాయి డ్రగ్స్ తాగిన మత్తులో యువకులు చేస్తున్న దారుణాల వల్ల ఇతరులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని అన్నారు. ఇలాంటి డ్రగ్స్, గంజాయి విష సంస్కృతికి యువత బానిసలు కాకుండా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీలలో అక్రమంగా అమ్ముతున్న బెల్ట్ షాప్ ల పైన అదే విధంగా డ్రగ్స్ గంజాయి అమ్ముతున్న వారిని వెంటనే గుర్తించి వారి పైన తగిన చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సచిన్, సెక్రెటరీ సురేష్, అమరేందర్, త్రినాథ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బ్రతుకులు గానం చేసిన మహాకవి అందెశ్రీ : గూడ ఐలయ్య గౌడ్

కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజల బ్రతుకులు గానం చేసిన మహాకవి అని రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ జీ వరమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా కవి అందెశ్రీకి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రజా సంఘాలు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు, కూకట్పల్లి కాంటెస్ట్ ఎమ్మెల్యే బి సంజీవరావు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ లు మాట్లాడుతూ జనజీవన పాటలు వ్రాసి ప్రజలను చైతన్యం చేసి మాయమైపోతున్నాడమ్మా మనిషి, కొమ్మ చెక్కితే బొమ్మరా మొక్కితే అమ్మ రా తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్యం చేసి జయహే జయకేతమ తెలంగాణ గీతాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన ప్రజాకవి అంద శ్రీ మరణం తీరని లోటు అని అన్నారు. అనంతరం ప్రజా సంఘాలు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ, కాంగ్రెస్ యువజన నాయకులు గూడ సాయి, ప్రవీణ్ గౌడ్, గడ్డమీది కలమ్మ, సిహెచ్ లక్ష్మి, జయ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# నాటకాలను భవిష్యత్ తరాలకు అందించాలి

## ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : నాటకాలను పరిరక్షించుకొని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అన్నారు. కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంలోని ఎన్ టి ఆర్ కళా మందిరంలో నిర్వహిస్తున్న నాటకోత్సవం లో భాగంగా రెండవ రోజూ ఓలేటి పార్వతీశం, పి రఘు

పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కిన్నెర సంస్థ నాటకలను పరిరక్షించడానికి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు.

జమలాపురం రాధా కృష్ణ లాంటి వారు సహాయ సహకారాలు అందించడం సంతోషదాయకమన్నారు. సభకు ముందు అయాచితుల కల్చరల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ విజయవాడ వారిచే గురు లక్ష్మి రచించిన పెళ్లి చూపులు నాటిక అయాచితుల రామ కృష్ణ దర్సకత్వం లో బియెన్ ఎస్ కుమార్ సౌజన్యంతో కళాంజలి హైదరాబాద్ వారిచే శ్రీజ సాదినేని నాటకీయకరణ చేసిన కొత్త భూతం నాటిక కె. రాధా కృష్ణ దర్శకత్వంలో ప్రదర్శించారు.

కార్యక్రమంలో కిన్నెర సంస్థ కార్యదర్శి రఘురాం స్వాగతం పలికిన సభలో రామ కోటేశ్వర రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# 16న బాల బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అంతర్ మండలాల జూనియర్ స్థాయి బాల బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు ఈ నెల 16న కాసాని కబడ్డీ అకాడమీ, బాచుపల్లి నందు జరుగుతాయని జిల్లా కార్యదర్శి చంద్రహాస్ ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్ మండల పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా వాసులు అయి ఉండాలని, ఆధార కార్డ్, పుట్టిన తేదీ సర్టిఫికెట్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో మండల జట్లు 16న ఆదివారం ఉదయం 9 గంటలకు కాసాని అకాడమీలో రిపోర్ట్ చేయాలన్నారు. ఆ రోజు ఎంపికయిన క్రీడాకారులు డిసెంబర్ నెలలో 5 నుండి 7వ తేదీ వరకు మహబూబ్ నగర్ లో జరిగే ఈ రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. జిల్లా క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి కోరారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. షేక్ షకీల్, అకాడమీ మేనేజర్ 7396749998 అంజి, అకాడమీ కోచ్ 9912543283

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్‌లో ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన వారిమీద కేసులు నమోదు : సి.పి. పి.ఆర్.ఓ.

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమంగళవారం జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై కేసులు నమోదు చేసినట్లు నగర పోలీస్ కమీషనర్ పి.ఆర్.ఓ. జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఏమ్మెల్యేలు బీర్ల ఐలయ్య,రామచంద్ర నాయక్,రాందాస్‌లపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులను నమోదు అయ్యావని,మాజీ ఏమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,మెతుకు ఆనంద్‌పైకూడ బోరబండ పోలీస్ స్టేషన్‌లో వారిపై ఒక కేసు నమోదు అయ్యిందన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహారిస్తున్నట్లు నగర పోలీసులు తెలిపారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా,పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని పోలీసులు సూచిస్తున్నారు. ఏవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100ద్వారా తగిన సమాచారం అందించాలని నగర పోలీసులు కోరారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

# తాళ్ల సంజీవరెడ్డి కన్నుమూత

**● శివ్వంపేట పోచమ్మ ● మైసమ్మ ఆలయ చైర్మన్‌గా విశేష సేవలు**

**మేడ్చల్ మేజర్ న్యూస్, (నవంబర్, 11):**

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్ల సంజీవరెడ్డి (72) మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అస్వస్థతతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

తాళ్ల సంజీవరెడ్డి గత 20 సంవత్సరాలుగా శ్రీ శివ్వంపేట పోచమ్మ–మైసమ్మ ఆలయ చైర్మన్‌గా కొనసాగి, ఆలయ అభివృద్ధికి విశేషంగా సేవలు అందించారు. అంతేకాకుండా, ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గ్రామం వద్ద మెడిసిటీ ఆసుపత్రి సమీపంలోని గుట్టపై శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి మరుసటి రోజు భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహిస్తూ, పెద్ద ఎత్తున భక్తులను ఆకర్షించారు. గ్రామాభివృద్ధి పట్ల కూడా ఆసక్తి చూపిన ఆయన, గ్రామంలోని భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి అప్పటి మింట్ అధికారి రాములుతో మాట్లాడి నిధులు మంజూరు చేయించిన ఘనత సాధించారు.మంగళవారం సాయం త్రం నిర్వహించిన అంత్యక్రియలలో గ్రామ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీలు నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

## సర్పన్‌పల్లి గ్రామ వాసి ఎండి ఉస్మాన్, ఎండి జాఫర్

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 11)ః** తమ ఇంటికి వెళ్ళే ధారిని కబ్జా చేసి ఇస్మాయిల్ బీ భర్త ఎండి యూసుఫ్, ఎండి మజీద్ మరియు ఎండి సాజీద్ ఇద్దరు కలిసి ఇంటి నిర్మాణం చేస్తున్నారని సర్పన్‌పల్లి గ్రామానికి చెందిన ఎండి ఉస్మాన్ పేర్కొన్నారు. గతంలో అక్రమ నిర్మాణం చేస్తున్నందున తమ హైకోర్టును సంప్రదించడం జరిగిందని అందులో డబ్లు, పి తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. గతంలో అక్రమ నిర్మాణ దారులకు వికారాబాద్ ఎంపిడిఓ కార్యాయలం వారు కూడా నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. ఆ నోటీలసుకు వారు సరైన ఆదారాలు వారు ఇవ్వలేదని అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. అయితే డబ్ల్యు పి ఉత్తర్వులు అందే లోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అందుకు నిర్మాణ పనులకు కూడా రాత్రింబవళ్లు చేస్తున్నారని తెలిపారు. ఎండి మాజీద్, ఎండి సాజీద్ వారి వేగవంత పని తీరును చూస్తే వారి వెనుక అధికారుల ప్రోత్సాహం ఉన్నట్లు తెలుస్తుందని తెలిపారు. కావున తక్షణమే ఎండి మాజీద్, ఎండి సాజీద్‌ల గ్రామ కంఠ ఆక్రమణ, అక్రమ నిర్మాణము నిలిపివేసి హైకోర్టు ఉత్తర్వులను గౌరవం ఇవ్వవల్సిందాగా ఆయన కోరారు.

# అందెశ్రీ అంతిమ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు-అశేష జనవాహిని








సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ప్రముఖ కవి,రచయిత అందెశ్రీ అంతియ యాత్ర మంగళవారం లాలాపేట్‌లోని ఫ్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియంనుంచి బయలుదేరిన అంతిమ యాత్రలో రాష్ట్ర మంత్రులు,అభిమానులు, కవులు,రచయితలు, ఆత్మీయులు,ప్రజలు భారీగా తరలివచ్చి,ఆయనకు కన్నీటీ వీడ్కోలు పలికారు. ఈ అంతిమ యాత్రలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ప్రభుత్వ సలహాదారులు కేశవరావు,మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు,మాజీ ఏమ్మెల్సీ కోదండరాం,కవులు,కళాకారులు, రచయితలు,ప్రజలు,అభిమానులు భారీగా తరలివచ్చి,చివరిసారిగా అందెశ్రీ పార్థివ దేహానికి కన్నీటి దుఃఖంతో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,ప్రభుత్వ సలహాదారులు కేశవరావులు ప్రత్యేకంగా అందెశ్రీ పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించి,అందెశ్రీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.

# చిలకలగూడాలో పరిమితులు మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా ఇష్టానుసారంగా ప్రభుత్వ అనుమతులను అతిక్రమించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా చిలకలగూడా లో కింది బస్తీ నుండి చిలకలగూడా వెళ్లే దారిలో రెండు అంతస్తుల అనుమతులు తీసుకొని ఇష్టానుసారంగా నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ ఉన్న తాధికారులు ఈ నిర్మాణంపై చర్యలు తీసు కోవాలని స్థానికులు కోరుతున్నారు.



సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల రవీందర్ గౌడ్, జక్కా సందీప్ ఆధ్వ ర్యంలో మాధవ నగర్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గోపాల్ ముది రాజ్ ,మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# టాస్కా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా చీమర్ల కృష్ణారెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా కు జరిగిన ఎన్నికలలో చీమర్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రామ్‌నాథ్, కోశాధికారిగా ఎం. సత్తయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా కె. రాంప్రసాద్, రంగయ్యచౌదరి, డాక్టర్ పాండుగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా అమృతరెడ్డి, మణిపాల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కె. కృష్ణారెడ్డి, శివరాంరెడ్డి, స్వతంత్రరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఓబులేసు, ఆనంద్‌రెడ్డి, రామచంద్రరావు, బాల కృష్ణయ్యలు ఇసి మెంబర్లుగా ఎన్నికయ్యారు. టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పూతు నరసింహారావు, డాక్టర్ జ్ఞానేశ్వర్‌లు ఎన్నికల అధికారులుగా కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణం స్వీకరారం చేయించారు. ఈ సందర్భంగా టాష్కా రంగారెడ్డి జిల్లా కొత్త అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## మియాపూర్‌లో వ్యక్తి అదృశ్యం



మియాపూర్,మేజర్ న్యూస్ : ఓ వ్యక్తి అదృష్టమైన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మియాపూర్ రెడ్డి కాలనీలో కురుటూరు రమేష్ ( 30), భార్య గట్టు దీప్తి తో కలిసి నివాసం ఉంటున్నారు..రమేష్ స్థానికంగా ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 2వ తేదీన మధ్యాహ్న సమయంలో రమేష్ దీప్తి భార్యాభర్తల మధ్య డబ్బు విషయంలో చిన్నపాటి గొడవ జరిగింది. దీంతో రమేష్ ఇంటి నుండి బయటికి వెళ్లిపోయాడు రాత్రి అయినా కూడా ఎంతకీ తిరిగి రాలేదు భార్య దీప్తి భర్త కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దీంతో దీప్తి చుట్టుపక్కల బంధువుల, స్నేహితులు వద్ద ఎంత వెతికినా ఆచూకీ తెలియ కపోవడంతో ఆందోళన చెంది దీప్తి మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# బిసి జెఎసి ధర్మ పోరాట దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ

## కార్యక్రమంలో పాల్గొన్న జాజుల, కుందారం, కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిసి జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్మ పోరాట దీక్ష గోడ పత్రికను బిసి జెఎసి నాయకులు ఆవిష్కరించారు. ఈనెల 13వ తేదీన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇందిరా పార్క్ దగ్గర నిర్వహించే దీక్షా కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు, ప్రతినిధులు, విధ్యార్ధి, ఉద్యోగ సంఘాల ప్రతినిదులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిసిసంఘాల ప్రతినిదులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుందారం గణేష్‌చారి, కౌలె జగన్నాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కర్ణకంటి నరసింహాచారి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి, సుజాత, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.



## వ్యభిచార గృహంపై దాడులు - 5 గురు విదేశీయులను అరెస్టు చేసిన మియాపూర్ పోలీసులు



మియాపూర్, మేజర్ న్యూస్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న 5 గురు విదేశీయులను అరెస్ట్ చేసిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరి ధిలోని న్యూ హాఫీస్ పెట్ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఓ ఇంట్లో గుర్తు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి, మియాపూర్ పోలీసులు సంయుక్తంగా సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. అక్కడ తనిఖీ చేయ గా విదేశీయులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. లైబేరియా దేశం లోని మొన్రోవియా సిటీ కి చెందిన డేరియస్ (28) 2021 సంవత్సరంలో విద్యాభ్యాసం నిమిత్తం భారతదేశానికి వచ్చి సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉంటూ ఓ కళాశాలలో చదువుకుంటున్నాడు. ప్రస్తుతం ఆన్లైన్లో విద్యను అభ్యసిస్తున్నాడు. ఇతనితోపాటు కెన్య దేశానికి చెందిన 2 మహిళలు ఉగాండా దేశానికి చెందిన 2 మహిళలతో కలిసి వ్యభిచారం చేయిస్తున్నట్లు గుర్తించారు. డేరియస్ తో పాటు నలుగురు విదేశీ మహిళలను అరెస్టు చేసి మియాపూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వారి వద్ద నుండి 4 వేల రూపాయల నగదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు మహిళలను రెస్క్యూ హోం కు తరలించగా డేరియస్ ను రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వీరి వెంట ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA-REDDY DISTRICT AT: HAYATHNAGR**
**O.S.No. 909 of 2025**

**BETWEEN:**

1. Yanala Bharathamma, W/o. Late Yanala Narsimha Reddy @ Narsi Reddy, Aged About: 63 years, Occ: House wife, R/o. H.No.20-102, Reddy Colony, Nakirekal Village and Mandal, Nalgonda District - 508211, Telangana State.
2. Kotha Sunitha, W/o. Kotha Ravinder Reddy, D/o. Late Yanala Narsimha Reddy @ Narsi Reddy, Aged About: 46 years, Occ: Housewife, R/o. H.No.1-25, Plot No.2, Road No.1, Shanthi Nagar, Hayathnagar Mandal, Kalwancha, Vanasthalipuram, Ranga Reddy District-500 070, Telangana State.
3. Yanala Suresh Reddy, S/o. Late Yanala Narsimha Reddy @ Narsi Reddy, Aged About: 44 years, Occ: Private Employee, R/o. H.No. 20-91, Opp. Market Yard, Reddy Colony, Nakirekal Village and Mandal, Nalgonda District -508 211, Telangana State.
4. Yanala@Komatireddy Shirisha, D/o. Late Yanala Narsimha Reddy @ Narsi Reddy, Aged About: 42 years, Occ: Household, R/o. 4-10-338, Abbasiya Colony, DVK Road, Beside Surya Hospital, Nalgonda Mandal and District, Telangana State.

**...Plaintiffs**

**AND**

1. Yampalla Chandra sekhar, S/o. Ram Reddy, aged about 43 years, Occ: Business, R/o Plot No. 121, Thirumala Nagar, Almasguda, Vaishalinarar, Rangareddy Dist. Pin 500079.

**2. All Concerned**

**...Defendants**

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs has legal heirs of Late. Yanala Narsimha Reddy @ Narsi Reddy S/o. Late Ram Reddy. The suit is posted to 20.11.2025 for appearance if any person or persons having any objection/claims kindly appear either in person or through an advocate in the above Court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided on merits.

**SUIT SCHEDULE A PROPERTY**

All that piece and parcel of the Plot No.132, admeasuring 167 Sq.Yards or its equivalent to 139.62 Sq.Mtrs, in Survey No.90, situated at Kuntloor Village, Abdullapurmet Revenue Mandal, Pedda Amberpet Municipality, Ranga Reddy District, and bounded by:-**NORTH:** Plot No.131. **SOUTH:** Plot No.133. **EAST:** Plot No.145. **WEST:** 30' Wide Road.

**// By Order of Court//**
**REGELLA SANTHOSH KUMAR REDDY**
Advocate
Plot No.121, S.V. Colony, Bairamalguda, L.B.Nagar, Hyderabad-500079
**Cell: 9948169009**

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE AT: HYDERABAD**
O.S. No. 4182 OF 2025

Between:
Preethi Chaparala & Another ...Plaintiffs
And
The Tahsildar. Asif Nagar Mandal. & Others ...Defendants

NOTICE

To.
All concerned

Please take notice that Preethi Chaparala, D/o. Late Sukumar Chaparala. R/o. # 519 N Fretze AV, Edmond, Oklahoma - 73003 United States of America., and another filed the present Suit for Declaration of Legal Heirs.

That the above suit stands posted at 1030 hrs on 17-12-2025 for your appearance. You are called upon to appear before the Hon'ble Court. If you fail to appear either in person or through your pleader, the above suit will be decided on merits

(By order of the HON'BLE COURT)
Date: 13-11-2025
**C.M.R. VELU,** Advocate
Flat No #102, Shyam Chabra Vihar
S D Road, Secunderabad-03

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD.**
O.S. No. 4621 of 2025

Between :
(1).Smt.TADIKONDA VENKATA KUMARI, W/o.Late.TADIKONDA GOWRI HARI PRASAD, aged about 61 years, Occ: House wife,(2). Smt. TADIKONDA SIRI, D/o. Late. TADIKONDA GOWRI HARI PRASAD,
aged about 35 years, Occ: Pvt. Service, (3).Sri.TADIKONDA KAUSHIK, S/o.Late. TADIKONDA GOWRI HARI PRASAD,aged about 33 years, Occ: Pvt.Service,
All are R/o.Flat No.102, Arunodaya Castle, Anand Nagar Colony, Khairatabad, Khairatabad Mandal, Hyderabad District, Telangana State-500 004. ... Plaintiffs

AND

(1). THE TAHSILDAR, KHAIRATABAD MANDAL, Hyderabad District, Telangana State-500 004.
(2). ALL CONCERNED ...Defendants

To
ALL CONCERNED

Please take notice that the above suit filed by the Plaintiffs for DECLARATION OF LEGAL HEIRS that the Plaintiffs are LEGAL HEIRS/ SURVIVING LEGAL REPRESENTATIVES of the deceased Late. TADIKONDA GOWRI HARI PRASAD S/o.Late.TADIKONDA SEETARAMAIAH.who was expired/died on 05-01-2023. The above suit is posted to 09-12-2025 for your appearance. If any person or persons having any objections in respect of the above said claim, are hereby directed to appear either in person or through pleader with defense if any at 10-30 a.m on the above said date 09-12-2025 before the above said Hon'ble Court, failing which the matter will be heard and determined ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
**P.P.RAJU & MURALI MOHAN MOOLA**
Advocates
LIGH-489, H.B Colony,
Moula-Ali, Hyderabad-500 040.
Cell No.9866456223
COUNSEL FOR THE PLAINTIFFS.

# మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని మైనారిటీ సంక్షేమ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. అబుల్ కలామ్ ఆజాద్
జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మకమైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ అవార్డు 2025ను ప్రఖ్యాత విద్యావేత్త, ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ వ్యవస్థాపక చైర్మన్ మొహమ్మద్ లతీఫ్ ఖాన్ కు ప్రధానోత్సవం కార్యక్రమం తెలంగాణ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ పాల్గొని అబ్దుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అజాద్ విద్య, సాంఘిక సంక్షేమ మైనారిటీ అభ్యున్నతి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆజాద్ సేవలు చిరస్మరణీయమన్నారు. లతీఫ్ ఖాన్ మూడు దశాబ్దాల అంకితభావంతో చేసిన సేవకు గుర్తింపుగా అవార్డును అందజేయడం అభినందనీయమన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ అవార్డును విద్య, ఉర్దూ భాష, సాహిత్య, సామాజిక సేవ రంగాలలో అత్యుత్తమ కృషి చేసిన వ్యక్తులకు అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. లతీఫ్ ఖాన్ సరసమైన విద్యను అణగారిన వర్గాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడమే ఆయన జీవితకాల లక్ష్యమని వివరించారు. అనంతరం విద్యావేత్త లతీఫ్ ఖాన్ కు అబుల్ కలాం ఆజాద్ జాతీయ అవార్డుతో పాటు రూ. 2,25,000 నగదు బహుమతి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ నుజత్ ఖాన్, మేనేజింగ్ డైరెక్టర్లు అన్వర్ అహ్మద్, డాక్టర్ మోజ్జం హుస్సేన్, సీనియర్ అధికారులు, ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

## ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిన్న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 13 మంది అమాయకులు మరణించడం బాధాకరమని, ఈ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని వై జంక్షన్ కూడలి వద్ద ప్లకార్డులు చేతబూని, ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ, ఢిల్లీలో శాంతిభద్రతలు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నియంత్రణలో ఉన్నాయని ప్రగల్భాలు పలికిన అమిత్ షా, ఇంతటి ఘోరం జరుగుతున్నా ఇంటెలిజెన్స్, రా, నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నిఘా విభాగాలు నిద్రావస్థలో ఉండటం మోడీ ద్వంద్వ పాలనకు నిదర్శనమన్నారు. అమిత్ షా మన దేశంలో భద్రత కల్పించడంలో తన పాత్రను మరచిపోయి, ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని ధ్వజమెత్తారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా చాలా చురుగ్గా ఉన్నారని, ఇది రాజకీయ కోణంలో బీజేపీ నీచ శవ రాజకీయాలకు తెర లేపిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పెహల్గామ్ దాడి తర్వాత కూడా ఈ ప్రభుత్వం ఇంతకు ముందు చేసిన తప్పు నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదన్నారు. ఇంటెలిజెన్స్ వైఫల్యాన్ని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజ్జ శ్రీనివాసులు, శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యులు అనిల్ కుమార్, శ్రావణ్, రమేష్, నర్సింహా, కిరణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీఓస్ కాలనీ వివేకానంద పార్క్ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభం




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ ఎన్జీఓస్కాలనీ స్వామి వివేకానంద పార్క్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ను స్థానిక బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఇందిరమ్మ క్యాంటిన్లలో లబ్దిదారులకు సబ్సిడితో ఉదయం 7 గంటల నుంచి 9.30 గంటలకు 5 రూపాయలకే అల్పాహారం, మధ్యాహ్నం 12 గంటల నుంచి 2.30 గంటల వరకు 5 రూపాయలకే బోజనం అందించడం జరుగుతుందన్నారు. జిహెచ్ఎమ్సి ఒక్కో ఆహారంపై రూపాయలు 14, బోజనంపై రూపాయలు 24.83 ఖర్చు చేస్తుందన్నారు. వీటి నిర్వహణ బాధ్యతను హరే కృష్ణ - హరే రామ ఫౌండేషన్ వారు చూస్తారని, ఇందిరమ్మ క్యాంటిన్ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్నం బోజనంతో డివిజన్లోని పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పాదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎమ్సి శానిటేషన్ విభాగం డిఇ నీలిమ, ఎస్ఎస్ అజీమొద్దిన్, డివిజన్ బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్రెడ్డి, పవన్రెడ్డి, సుధీర్కుమార్, బిజెవైఎం అధ్యక్షులు సురేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు రావాలి : మూడే రవి నాయక్



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం చాలా అవసరమని, చాలామంది పేదరికం వల్ల చదువు ఆపివేయాల్సి వస్తుందని, ఈ విషయంలో సమాజంలో అందరూ బాధ్యతాయుతంగా ముందుకు రావాలని హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ అన్నారు. మంగళవారం హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు కొమరవెల్లి సందీప్, శ్వేత గారుల సహకారంతో వైద్య విద్యార్థి బి. అర్జున్ కి రూ.10000 ఆర్థిక సాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. కొమరవెల్లి సందీప్, శ్వేత గారుల కుమారుడు కొమరవెల్లి ధృత్వ పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి జిల్లా, ఝరాసంగ్రం మండలం కుప్పనగర్ కి చెందిన బి. అర్జున్ విద్యాభ్యాసమంత గవర్నమెంట్ రెసిడెన్షియల్ లో చదివి, ఇంటి దగ్గరే ప్రిపరేషన్ అయి నీట్ 428 మార్కులతో, సిద్దిపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. తండ్రి 2018లో మరణించడంతో తల్లి కుటుంబ బాధ్యత తీసుకొని ముగ్గురు పిల్లల్ని చదివిస్తుంది. అందులో భాగంగానే అర్జున్ కి ప్రతి సంవత్సరం లక్ష ఇరవై వేలు ఖర్చు అవుతుందని ఆర్థిక భారంతో ఉన్న కుటుంబాన్ని ఆసరాగా నిలబడిన సందీప్, శ్వేతకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహా జన జాతర..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : జై మురుగా అంటూ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు కోటి దీపోత్సవం లో జరిగాయి. మంజునాథ అంటూ భక్తులు దీవించమంటూ కరుణించమంటూ భక్తులు భారీగా తరలివచ్చారు. మహా జన జాతరగా నగర ప్రజలు తరలి వచ్చారు. ఎన్ టీ ఆర్ స్టేడియ మ్ హౌస్ ఫుల్ అయింది!!

# మహనీయులకు బీసీ నేతల నివాళులు ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయం లో చైర్మన్ బాలగొని బాల్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో దేశిని చిన్న మల్లయ్య 8 వ వర్ధంతి, సందర్భంగా నివాళులు అర్పిస్తూ, తెలంగాణ గీతా రచయిత అందే శ్రీ అకస్మిక మరణం చెందడంతో వారికి చిక్కడపల్లిలో మంగళవారం సంతాపం తెలుపడం జరిగింది..ఈ సందర్భంగా చైర్మన్ బాల్ రాజ్ గౌడ్ గౌడ, ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ , బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ ఆయిలీ వెంకన్న గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు ఎస్ దుర్గయ్య గౌడ్ , జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లి కట్టే విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ .. సాయిదా పోరాట యోధుడు, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సామాజిక ఉద్యమ నేత, గీత వృత్తి దారుల కోసం అహర్నిశలు శ్రమించిన పోరాటాల యోధుడి అడుగుజాడల్లో నడవాలని కోరారు.

వారి ఆశయాల బాటలో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం పాటుపడాలని పిలుపు నివ్వడం జరిగింది. తెలంగాణ గేయ రచయిత, ఎన్నో రచనలు చేసి సమాజ హితం కోసం, సమాజంలో మార్పు కోసం బహుజన వాదం కోసం తన మాట, పాట, రచన ,ఆలోచన అన్ని సమాజం కోసమే పనిచేసిన

అందే శ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటుగా అభివర్ణించారు. అందే శ్రీ జయంతి , వర్ధంతి.. దేశిని చిన్న మల్లయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం తో పాటు వారి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల లో చేర్చాలని రాష్ట్ర బ్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో సింగం నాగేష్ గౌడ్ బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, సీనియర్ బీసీ నాయకులు ఐలెని గౌడ్, బీసీ నాయకులు నరేష్ ,అనిల్,సత్తయ్య గౌడ్ తదితర నేతలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు

# కాలనీ అధ్యక్ష బరిలో సత్తా చాటిన గోపాల్ ముదిరాజ్

▶▶ ప్రత్యర్థి అనసూయ ప్యానెల్ ను ఆద రించని కాలనీ ఓటర్లు

▶▶ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు చీర శ్రీనివాస్



కర్మన్ ఘాట్ , మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ సత్తా చాటారు. ప్రత్యేర్థి అనసూయ పై 50 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ ను దుర్గా నగర్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో చంపాపేట్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు చీర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గోపాల్ ముదిరాజు ను ఆయన గెలుపుకు విశేష కృషి చేసిన మద్ది కరుణాకర్ రెడ్డి తో పాటు ఎమ్మా భాష కురుమ మరియు నూతన కార్యవర్గ సభ్యులందరినీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చీర గణేష్, కర్మన్ ఘాట్ గ్రామ సభ్యులు చెగోనీ శ్రీధర్ గౌడ్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాన్లీలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బండారు వైష్ణవ్ మెమోరియల్ ఫౌండేషన్ , స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తాధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం మంగళవారం కళాశాల ప్రాంగణం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డా. వి అనురాధ గారు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, వైష్ణవ మెమోరియల్ ఫౌండేషన్ చైర్ పర్సన్ విజయలక్ష్మి , ఉస్మానియా పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ డి రవీందర్ యాదవ్, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి ఆచార్య కొలకనూరి ఇనాక్ లు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, నవంబర్ 11న మన దేశపు ప్రథమ విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించబడుతోందని చెప్పారు. ఆయన విద్యను ఒక జాతి అభివృద్ధికి మూలాధారంగా చూశారు. సమాజంలోని ప్రతి బాలుడు, బాలిక విద్యను పొందడానికి ఆయన కృషి చేశాడని తెలియజేశారు. విద్యావంతులైన యువత దేశాన్ని ముందుకు నడిపించగలరని వివరించారు. నూతన జాతీయ విద్యా విధానం బి2020 ఈ రకంగా అభివృద్ధిని కాంక్షిస్తూ తీర్చిదిద్దబడిందని గుర్తు చేశారు. విద్యను విలువైన ఆభరణంగా భావించి దానిని బలంగా చేసుకోవాలని ఆకాంక్షించారు. మరో అతిథి విజయలక్ష్మి మాట్లాడుతూ, విద్య



ఒక వ్యక్తిని జ్ఞానవంతునిగా మాత్రమే కాకుండా బాధ్యత కల పౌరుడిగా మలుస్తుందని చెప్పారు. యువ శక్తి సరిగ్గా దిశా నిర్దేశం చేసుకుంటే భారతదేశం అనతి కాలంలోనే వికసిత భారత్ గా నిలబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాన్లీ కళాశాల కరస్పాండెంట్ కే కృష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఎల్ రాజు, డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , అధ్యాపకులు , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాంకీ మెలోడీస్!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ ధార్మిక, సేవా సంస్థ 'చేయూత ఫౌండేషన్' సికింద్రాబాద్ సౌజన్యంతో, ప్రముఖ సాంస్కృతిక సంస్థ, రాంకీ మెలోడీస్ ఆధ్వర్యంలో జంట నగరాల ప్రముఖ గాయనీ గాయకులచే అంత ర్జాతీయ గాయకులు, సినీ నేపథ్య గాయకులు, అంతర్జాతీయ బహుభాషా, బహుగళ స్వర నిధి, వై.ఎస్.రామకృష్ణ నిర్వహణలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ధార్మిక గ్రంథ రచయిత, కేతరాజు పూర్ణిమ కామేశ్వర రావు గారి 71 వ జన్మది నోత్సవం సందర్భంగా శ్రీ త్యాగరాయ గాన సభ కళా లలిత కళ వేదిక మం దిరంలో హాయి హాయిగా ఆమని సాగే – శీర్షికన అద్భుత ఆపాత మధుర గీతాల సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు శిరోమని వంశీ రామ రాజు ప్రముఖ పాత్రికేయులు వల్లీశ్వర్ , ప్రముఖ సివిల్ ఇంజనీర్ గడ్డమ ఋగు సత్యనారాయణ, ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ దంపతుల నిస్వార్ధ సేవా, ధార్మిక కార్యక్రమాలని ఎంతగానే ప్రశంసించారు. వంశీ రామరాజు మాట్లాడుతూ... ఇంత చక్కని కార్యక్రమం రామకృష్ణ నిర్వహించడం ముదా వహం అని అన్నారు. రామకృష్ణ, వారి బృందం గాయనీ గాయకులు శ్రీ ఘంటసాల, ఏసుదాస్ సుశీల జానకి బాలసుబ్రమణ్యం గతంలో పాడిన మధుర గీతాలాని చక్కగా పాడి అందరినీ ఎంతో ఆనందింప చేశారని అన్నారు. శ్రీ త్యాగరాయసభ అధ్యక్షులు శ్రీ కళా జనార్ధన మూర్తి కేతరాజు దంపతులు చేస్తున్న ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిస్వార్ధంగా చేస్తున్నందుకుౕ వారిని ప్రశంశించారు. వల్లీ శ్వర్ ఈ దంపతులు వ్రాసిన ధార్మిక గ్రంధాలను విశ్లే శించి త్వరలో వీరు మరొక అద్భుత గ్రంధాన్ని మనందరికి అందచేస్తారన్ని తెలి యచేసారు. ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు వై.ఎస్.రామకృష్ణ, బాల కామేశ్వరరావు, శివ రామ కృష్ణ, రామసుబ్రహ్మణ్యం, రామకృష్ణ, శివరామకృష్ణ, క్రిష్ణ మోహన్, సంజయ్ ఇందరం, మధుర వీణ, రేణుక రమేష్, స్వర కల్యాణి, భారతి దేవి, జ్యోతిర్లత, రాధా రాణి వారి సహ గాయనీ గాయకులు పాల్గొ న్నారు. శ్రీ తులసిరామ్, శ్రీ మోహన్ గాంధీ అద్భుతంగా వ్యాఖ్యానం అందించారు.

# నిర్వహణ కళాబ్రహ్మ ' లోకం కృష్ణయ్య'!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః శ్రీసర్వేశ్వర నాట్యమండలి ఆధ్వర్యంలో 2రోజుల పాటు పద్యనాటకోత్సవాలు త్యాగరాయగాసభలో నిర్వహించారు. శ్రీకృష్ణరాయబారం(దుర్యోధనుని మయసభ)ను ,శ్రీరామంజనేయ యుద్ధం(శ్రీకృష్ణ ఏకపాత్ర) –నాటకాలను ప్దర్శించారు. టి.రాజబాబు డైరెక్టర్, అనిల్ చక్రవర్తి కార్యక్రమ నిర్వహణ అందించారు. పి.మంగపతి, యం.సంజీవరావు, యం.దయాకర్,ఉమామహేశ్వర్ రావు, యం.సర్వేశ్వరరావు,కే.లక్ష్మణ్రావు పద్యనాటకాల్లో నటించారు. లోకం కృష్ణయ్య జర్నలిస్టు,కళాకారుడు, సంస్థ అధినేతను ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు.'.జీవీఆర్ రంగస్థల పురస్కారం 2025' ను లోకం కృష్ణయ్య కు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలను 2 దశాబ్దాలుగా నిర్వహిస్తూ ఎన్నో వైవిధ్యకార్యక్రమాలను నిర్వహించి కార్యదక్షతను ప్రదర్శించారు లోకం కృష్ణయ్య అని సంస్థ నిర్వాహకులు ప్రశంసించారు. కళాకారులకు, సాహితీవేత్తలకు, టీవీ,సినీ కళాకారులకు, జర్నలిస్టులకు, న్యూస్ రీడర్స్ను ఆదరించి సత్కరిస్తూ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం లోకం సహజగుణమని సంస్థ అభినందించింది. టి.రాజబాబు(సంస్థ అధ్యక్షులు),కార్యదర్శి టి.బాబురాజులు లోకం కృష్ణయ్యను ఘనంగా సత్కరించారు. నిర్వహణా కళాబ్రహ్మ –బిరుదును ప్రదానం చేసారు.

# ఐటీసీ సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్ చాకో మొల్టెన్ ఆవిష్కరణ




హైదరాబాద్,మేజర్ న్యూస్: కేవలం రూ.5 సరసమైన ధరకు అనుకూలమైన ప్యాకేజింగ్ రూపంలో, సరదాగా, స్క్వీజబుల్ (నొక్కబడే) రిచ్ అండ్ స్మూత్ మోల్టన్ చాకో, చాకో మెల్ట్ ను ప్రారంభించడం ద్వారా ఐటీసీ సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్ మరో నూతన ఉత్పత్తిని విడుదల చేసినట్టు ఐటీసీ ఫుడ్స్ డివిజన్ మార్కెటింగ్ హెడ్ అనుజ్ బన్సల్, ఎఫ్సీబీ ఉల్కా క్రియేటివ్ డైరెక్టర్ సుచిత్రా గహ్లోట్ తెలిపారు. సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్చాకో మెల్ట్ అనేది ఒక ప్రత్యేకమైన ఉత్పత్తి అని, ఇది చాక్లెట్ ను కేవలం బార్ లేదా బైట్ గా మాత్రమే కాకుండా, విలక్షణమైన అనుభవంగా కూడా తిరిగి ఊహిస్తుందన్నారు. ప్యాక్ నుండి నేరుగా తాగినా, బ్రౌనీస్ పై చల్లినా, పరాఠా మరియు టోస్ట్ పై రాసినా, లేదా ఐస్ క్రీంలు %ఀ% పండ్లపై పోసినాచాకో మెల్ట్ బాగుంటుందన్నారు. లాంచింగ్ తో, సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్ కాటగిరి ఆవిష్కరణ శ్రేణిలో ప్రముఖమైనదిగా కొనసాగుతోంది, చాకొలెటీ ఆనందాన్ని ఏ సమయంలోనైనా, ఎక్కడైనా ఆనందించడానికి ఆధునిక వినియోగదారులకు ఆధునికమైన, ఉత్తేజకరమైన పద్ధతిని అందిస్తోందన్నారు. రోజూవారీ "యమ్" క్షణాలను "యమ్మీ" ఆనందాలుగా మార్చడం ద్వారా ప్రేరణ పొందిన, ఉత్పత్తి ఎఫ్ సీ బీ ఉల్కాచే రూపొందించబడిన కొత్త టీ వీ సీల యొక్క సీరీస్ లో ప్రధానమైన ఆకర్షణను సంపాదించింది. ఉల్లాసకరమైన, సంబంధిత పరిస్థితులైన – తమ తల్లిదండ్రులకు తెలియకుండా రహస్యంగా మోల్టెన్ చాకో సమయాలను తోబుట్టువులు పంచుకోవడం, బెస్ట్ ఫ్రెండ్స్ డెస్క్ క్రింద రుచి చూడటం నుండి అమ్మ– పిల్లల వివిధ ఆహార పదార్థాలను రుచి చూడటం వరకు చాకో మెల్ట్ యొక్క మేజిక్ ను ఫిల్మ్ నిజం చేస్తుందని చెప్పారు. ఎంతగానో భావోద్వేగ సంబంధాన్ని కలిగిన శ్రేణి ఆవిష్కరణపై సన్ ఫీస్ట్ ఫెంటాస్టిక్ చూపించిన శ్రద్ధకు ఈ కొత్త లాంచ్ ఒక నిదర్శనంగా నిలిచింది. అన్నారు. జూన్ 2025 ఒకటి న ప్రారంభమైన, ఈ ప్రోడక్ట్ కర్ణాటక, కేరళ, తమిళనాడు తెలంగాణలో లభిస్తోంది, కేవలం రూ.5కే లభిస్తోందని చెప్పారు.

# స్టార్ గ్లోబల్ స్కూల్లో స్పోర్ట్స్ డే అవుట్

బాలల వారోత్సవంలో భాగంగా ఉత్సాహంగా నిర్వహణ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్టార్ గ్లోబల్ స్కూల్, తన సాంప్రదాయం ప్రకారం సృజనాత్మక, తార్కిక మరియు శారీరక పోటీలను బాలల వారోత్సవంలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ వస్తోంది. ఆ క్రమంలో ఈ సంవత్సరం నవంబర్ 10, 2025న కృష్ణకాంత్ పార్క్ లో స్పోర్ట్స్ డే అవుట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ క్రీడా దినోత్సవం ఉత్సాహం, జట్టు భావన, చైతన్యంతో నిండిన వాతావరణాన్ని సృష్టించింది. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, జట్టు సహకారం మరియు క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. కార్యక్రమాన్ని డైరెక్టర్ మరియు కార్స్పాండెంట్ వసీమున్నిసా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు వివిధ తరగతి స్థాయిలలో రన్నింగ్ రేసులు, తరగతి వారీగా ఫన్ యాక్టివిటీస్, అలాగే టగ్ ఆఫ్ వార్, ఖో–ఖో, కబడ్డీ వంటి క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ పట్టుదల, జట్టు సమన్వయం, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు సహకరించారు. వివిధ పోటీల్లో విజేతలకు నవంబర్ 14న బాలల దినోత్సవ సందర్భంగా పతకాలు మరియు ట్రోఫీలు ప్రదానం చేయబడతాయి. ఈ సందర్భంగా డైరెక్టర్, కార్స్పాండెంట్ వసీమున్నిసా, బహిరంగ కార్యక్రమాల ప్రాముఖ్యతను మరియు ఆరోగ్యకరమైన పోటీ భావన విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంత అవసరమో ప్రాముఖ్యతగా పేర్కొన్నారు.

# అందెశ్రీకి అరసం నివాళి



ముషీరాబాద్ మేజర్ న్యూస్: మాయంమై పోతున్నాడమ్మా... మనిషన్నవాడు అంటూ మన వ్యవస్థలోని అస్తవ్యస్తాల్ని ఎండగట్టిన, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించిన అభ్యుదయ వాగ్గేయకారుడు డాక్టర్ అందెశ్రీ అంతిమయాత్రలో తెలంగాణ రాష్ట్ర అరసం ఉపాధ్యక్షులు బొమ్మగాని నాగభూషణం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాపోలు సుదర్శన్, కార్యనిర్వాహక కార్యదర్శి కేవి ఎల్, ఐప్సో కార్యవర్గ సభ్యులు పాల్గొని అంజలి ఘటించారు.

## గిరిజనులకు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో

# రిజర్వేషన్ కల్పించాలి......

### గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిమాండ్ ........



**పుల్కల్ మేజర్ న్యూస్**

పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ పేర్కొన్నారు.మంగళవారం నాడు సంగారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనుల జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్టు, ఇతర సౌకర్యాలు లభిస్తాయన్నారు. 2014కు. పూర్వం సమైక్యాంధ్ర ప్రదేశ్ గిరిజనులకు (6) ఆరు శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 పది శాతం రిజర్వేషన్లు పెరిగాయి. కానీ, తెలంగాణ రాష్ట్ర గిరిజన జనాభాలో కేవలం మూడు జిల్లాల్లో రెండు నుండి మూడు శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకే అసెంబ్లీలో 12, జిల్లాల్లో ఉండే ఏజెన్సీ ప్రాంతాల్లోనే పార్లమెంటులో 2 స్థానాలు కేటాయించి, రాష్ట్ర గిరిజన జనాభాలో ఏడు నుండి ఎనిమిది శాతం గిరిజనులు ఉండే 7 మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కేటాయించలేరన్నారు. దీనిప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాల్లోని కేవలం మూడు ఏజెన్సీ జిల్లాల గిరిజనులకే అసెంబ్లీ, పార్లమెంట్ చట్టసభల్లో అవకాశం కల్పించి మైదాన ప్రాంతంలోని 7 జిల్లాల మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభలకు రాకుండా నిరోధించారన్నారు. రాష్ట్ర గిరిజన జనాభాలో 70 శాతం మైదాన ప్రాంత జిల్లాలు మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ హైదరాబాద్ అసెంబ్లీ పార్లమెంట్ లో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రామావత్ కిషన్ నాయక్, మాజీ వార్డ్ మెంబెర్ భీమ్లా నాయక్, ఖిమ్ లాల్ నాయక్, ఖోల పాంద్య, మల్లి కార్జున్, మోత్య నాయక్, భజన కారి సుభాష్ నాయక్, గోమ్య నాయక్, శ్రీనివాస్ నాయక్ లు పాల్గొన్నారు.

# అనంతసాగర్‌లో 'రాజకీయ అదృష్టవంతులు' ఎవరు

## మార్పులు చూపిస్తున్న సమీకరణాలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

అనంతసాగర్ ఒకప్పుడు ప్రత్యక్ష ఎన్నికలలో టిడిపి నాయకుడు మోహన్‌రెడ్డి ఎంపీపీగా గెలిచి రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గ్రామం. ఆకుతోటలకు ప్రసిద్ధిగాంచిన ఈ గ్రామం, సదాశివపేటకు సమీపంలో ఉండటంతో మండలంలో రెండవ పెద్ద గ్రామపంచాయతీగా రాజకీయ ప్రభావం చూపుతూ వచ్చింది. గత పది సంవత్సరాల్లో ఎమ్మెల్యే, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికల ప్రచారాలకు ఇదే గ్రామం ప్రథమ వేదికగా మారడం విశేషం



అమీనుద్దీన్ ప్రభాకర్ విజయాలతో ఉద్యమ నాయకత్వం

ఉద్యమకారులుగా ఎదిగిన అమీనుద్దీన్ ఐదు సంవత్సరాలు సర్పంచ్ స్థాయిలో విజయవంతంగా పాలన అందించారు. ప్రభాకర్ ఎంపీటీసీగా గెలిచి అనంతసాగర్ రాజకీయాల్లో తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. ఈ ఇద్దరి నాయకత్వం గ్రామాన్ని ప్రధాన రాజకీయ కేంద్రంగా మలిచింది.

ఇంద్రారెడ్డి సతీమణి సర్పంచ్ గా విజయం నుంచి గ్రామ రాజకీయాల కేంద్ర బిందువుగా ఎదుగుదల

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ మహిళ రిజర్వేషన్ రావడంతో ఇంద్రారెడ్డి తన సతీమణిని బరిలోకి దించి భారీ మెజార్టీతో గెలిపించారు. అప్పటి నుండి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలే కాదుమొత్తం రాజకీయ పల్లె గడియారాన్ని ఇంద్రారెడ్డి తన చుట్టూ తిరిగేలా మార్చుకుంటూ వచ్చారు.

కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్ దాకా రాజకీయ చిరునామా

గ్రామంలో ఇప్పుడు అన్ని రాజకీయ లెక్కలూ ఇంద్రారెడ్డి చుట్టూ తిరుగుతున్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరి, సర్పంచ్‌గా ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవలు అందించిన ఆయన, తరువాత టీఆర్ఎస్‌లో చేరి ప్రస్తుతం ఆ పార్టీ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామంలో సామాజిక సేవ, పార్టీ కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కారాలకు ఎప్పుడూ ముందుండే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఈసారి స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారడంతో వరుసగా ఎంపీపీ జడ్పిటిసి అవకాశాలు రానప్పటికీ ఇంద్రారెడ్డి తనకు నమ్మకంగా పనిచేసిన వారిని గెలిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రిజర్వేషన్ ఎవరికొచ్చినా గెలుపు కోసం శ్రమిస్తున్నారు.

# వేలంపాటకు మంచి స్పందన

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో పేరుకుపోయిన స్క్రాప్ బహిరంగ వేలం పాటను మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి.కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేలంపాటకు దరఖాస్తు చేసుకున్న ఐదుగురు వ్యక్తులకు అధికారులు వేలాన్ని నిర్వహించారు. ఈ వేలంపాటలో పాల్గొనేందుకు 1000 రూపాయలు, నాన్ రిఫండ్డబల్, డీడీల రూపంలో 50 వేల రూపాయలు రిఫండబుల్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన వేలంపాటలో అబ్దుల్ వహీద్ అత్యధికంగా కిలో ఒక్కటికి రూపాయలు 26.50 పైసలు రేటు పాడి స్క్రాప్ కొనుగోలు హక్కులు పొందారు. అదేవిధంగా వర్కింగ్ కండిషన్లో లేని స్క్రాప్ కింద తుప్పు పట్టిపోయిన వాహనాలు ఇనుప వస్తువులకు తూకం వేయగా వచ్చిన వేలం పాటకు నిర్ణయించిన తుది రేటును డీడీల రూపంలో చెల్లించగా సదరు కాంట్రాక్టర్కు స్క్రాప్ ను సాధీనం చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్స్ కిష్టయ్య, మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్వో నర్సింలు, మున్సిపల్ సిబ్బంది ,దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



# పత్తి జన్నింగ్ మిల్లును తనిఖీ చేసిన ఏవో

**రాయికోడ్,**

మండలంలోని నాగ్వర్ గ్రామ శివారులో గల పత్తి జిన్నింగ్ మిల్లును మండల వ్యవసాయ అధికారిని సారిక మంగళవారం నాడు సందర్శించడం జరిగింది సందర్శనలో భాగంగా రైతులతో మరియు సిసిఐ అధికారులతో పత్తి నాణ్యత గురించి చర్చించడం జరిగింది నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా అధికారులు పత్తి కొనుగోలు చేయాలని వారికి సూచించారు అదే విధంగా సకాలంలో రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవలసిందిగా సిసిఐ వారిని ఆదేశించడం జరిగింది. మరియు ప్రతి రైతు కూడా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత మాత్రమే పత్తిని జిన్నింగ్ మిల్లుకు తీసుకువెళ్లాలని సూచించారు ఈయొక్క కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు సారిక ఏఈఓ లు శివ కుమార్, నిఖిల్ రమేష్, మరియు సిసిఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం





కొండాపూర్,మేజర్ న్యూస్ : జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలో గచ్చిబౌలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య తాళ్ళ సుమాలిని హాజరై ప్రసంగించారు. " దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ " అని కొనియాడారు. " ఆజాద్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరాల కారాగార శిక్ష అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ గారు పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు " అని అన్నారు. విద్యార్థులు నేటి పౌరులు. నేటి విద్యార్థులు అంతర్జాలాని కి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమైనంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి" అని కోరారు. " చెడు అలవాట్లకు (ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం) దూరంగా ఉండాలి. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్య వ్యాయామం, ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకొని అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటూ దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి రిటైర్డ్ %×=ా% ఆఫీసరు, అధ్యాపకులు జి. రాములు, జి. హన్మంతు, కె. మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేఎస్ పీపీలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన విద్యా షా 'రంగ్ సుఫియానా'




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రఖ్యాత భారతీయ గాయని, స్వరకర్త, రచయిత్రి విద్యా షా సూఫీ సంగీతం 'రంగ్ సుఫియానా' మంగళవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ)లో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. 'సంస్కృతి' పేరిట కేఎస్ పీపీ నిర్వహిస్తున్న తొలి సాంస్కృతిక కార్యక్రమం ఇది. దక్షిణ భారత కుటుంబంలో జన్మించి, కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందిన విద్యా షా విభిన్న సంగీత సంప్రదాయాలను సమాన అభిరుచితో సాధన చేశారు. తుమ్రీ, దాద్రా లేదా సూఫీ అయినా దాని స్ఫూర్తిలో పూర్తిగా మునిగిపోయినప్పుడే నిజమైన సంగీతం ప్రారంభమవుతుందని ఆమె విశ్వసిస్తారు. 'సంగీతం హృదయాలను తాకుతుంది. ఆ భావోద్వేగ సంబంధం అన్నిరకాల సంగీతానికి సారాంశం' అని ఆమె తన ప్రదర్శన సమయంలో నిరూపించడమే గాక, తన హృదయపూర్వక ప్రదర్శనలు, సంభాషణల ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

సారంగిపై కమల్ అహ్మద్, తబలాపై సర్దార్ ఖాన్, కీబోర్డుపై ఉమర్ ఖాన్, ప్యాడ్ లో మానస్ దాస్ గుప్తా తదితరులు విద్యా షాకు సహకారం అందించారు.

కళాకారిణి గురించి: న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ గాయని, స్వరకర్త విద్యా షా, ఉత్తర భారత శాస్త్రీయ సంప్రదాయాలలో విద్వాంసులు శుభ ముద్గల్, ముజాహిద్ హుస్సేన్ ఖాన్, శాంతి హిరానంద్ ల వద్ద శిక్షణ పొందే ముందు కర్ణాటక సంగీతాన్ని కూడా నేర్చుకున్నారు. ఆమె తాన్సేన్ సమరోహ్ (గ్వాలియర్), ది కెన్నెడీ సెంటర్ (వాషింగ్టన్ డీసీ), ది ఆసియా సొసైటీ (న్యూయార్క్), ది బోడే మ్యూజియం (బెర్లిన్) వంటి ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శనలు ఇచ్చారు.

ఆమె చేపట్టిన ప్రాజెక్టు– 'ఉమెన్ ఆన్ రికార్డ్'కు చార్లెస్ వాలెస్ అవార్డుతో పాటు, భారత ప్రభుత్వం నుంచి సీనియర్ ఫెలోషిప్ గ్రహీత అయిన విద్యా షా రచన గ్రామోఫోన్ యుగం నుంచి తొలి మహిళా ప్రదర్శనకారుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంది. భక్తి కవయిత్రులపై ఆమె చేసిన పరిశోధన ఠాగూర్ స్కాలర్ షిప్ (2023)ను కూడా అందుకుంది.

'జల్సా: ఇండియన్ ఉమెన్స్ జర్నీ ఫ్రమ్ ది సలోన్ టు ది స్టూడియో' (తులిక బుక్స్) రచయిత్రి విద్యా షా. గోవా విశ్వవిద్యాలయంలో (2016–20) భారతీయ సంగీతం కోసం నానా షిర్గావ్కర్ చైర్ ప్రొఫెసర్ గా ఆమె పనిచేశారు. 'మాంటో' చిత్రంలో 'బోల్ కే లబ్ ఆజాద్ హై తేరే' పాటతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టారు. ప్రస్తుతం, ఆమె భారతదేశ అస్పృశ్య సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడి, ప్రోత్సహించడానికి అంకితమైన భూమా ట్రస్టుకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు.

# డాడ్జ్‌బాల్‌లో దిల్‌సుఖ్‌నగర్ నారాయణ విద్యార్థుల ఘన విజయం





ఖైరతాబాద్ మెజార్ న్యూస్: దిల్‌సుఖ్‌నగర్ నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థులు నారాయణ సంస్థ నిర్వహించిన విభాగ స్థాయి డాడ్జ్‌బాల్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరచి విజయం సాధించారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కృష్ణవేణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసికంగా ఎదుగుతారు. క్రమశిక్షణ, సహకార భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. చదువుతో సమానంగా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం" అని తెలిపారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు సాగితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరెన్నో విజయాలు సాధించగలరని ఆమె విశ్వాసం వ్యక్తంచేశారు. రాష్ట్ర స్థాయి క్రీడాకారుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను సమానంగా కొనసాగించాలని పాఠశాల యాజమాన్యం సూచించింది. ఈ కార్యక్రమంలో జి.ఎం. గోపాల్‌రెడ్డి, ఎ.జి.ఎం. హేమాంబర్, ఆర్.ఐ. రవి ప్రసాద్, శారీరక విద్య ఉపాధ్యాయుడు గోపీ తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ లో ఓటు వేసిన మహిళలు – మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఏఐసీసీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : వెంగళరావు నగర్ కాలనీ లో పి.సి.సి లీగల్ సెల్ కన్వీనర్ సిహెచ్. సుధీర్ కుమార్, పి.సి.సి కార్యదర్శి బాస కృపానందం తో కలిసి వచ్చి తన ఓటు హక్కు వినియోగించుకున్న ఏఐసీసీ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి. రవి శేఖర్ రెడ్డి . ఈ సందర్భముగా మాట్లాడుతూ ఆయన ప్రజాసామ్య దేశం లో ఓటు అనేది పెద్ద ఆయుధమని ప్రతి ఒక్కరు తమ వంతు భాద్యతగా గుర్తించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని , అర్థవంతం చేద్దామని అన్నారు.

# శ్రీపూర్ణేశ్వర నాట్యమండలి 6వ వార్షికోత్సవం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ సహకారంతో శ్రీపూర్ణేశ్వర నాట్యమండలి 6వ వార్షికోత్సవం సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ హాల్లో ఘనంగానిర్వహించారు. శ్రీకృష్ణరాయబారం పద్యనాటకం విశేషంగా ఆకట్టుకుంది. విలక్షణనటులు సతీష్ పాల్‌రాజు ప్రత్యేక ఆకర్షణగా శ్రీకృష్ణుడిగా,సీనియర్ రంగస్థల నటులు కే.శివప్రసాద్ అర్జునుడిగా ,చిట్యాలరాజు దుర్యోధనుడిగా నాటకాన్ని రక్తికట్టించారు. అనంతరం నంది అవార్డు గ్రహీత జి.వెంకటేశ్వర్లు కాట్‌సీన్ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఈనెల 9న వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటులు ఇ.హరినాథ్,పి.రోశయ్య,చౌదరి, జి.మణిపాల్‌రెడ్డి, బాబురాజు, ఎర్రిస్వామి చౌదరి,గుంపుల సుదర్శన్ ,అరికట్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

# కార్తీక పూజ..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, ప్రవీణ్. ఈ క్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ నేతలు కూడా లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకొని గీతా మూర్తి ని కలిసి క్షేమ సమాచారాలు కనుక్కున్నారు. ఆలయ అధికారులు గీతా మూర్తి, ప్రవీణ్, మొదలగు వారిని లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేయించి పూజలు గావించారు.

# తెలంగాణలో దేశంలో తొలి "యూత్ క్లైమేట్ యాక్షన్ ఇన్నోవేషన్ సెంటర్" స్థాపన



కొండాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం మరో ప్రథమ ఘనతను సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఐక్య రాజ్యసమితి గుర్తింపు పొందిన అంతర్జాతీయ సంస్థ "వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్ (1%వీ1దీ%)" తో భాగ స్వామ్యంగా, భారతదేశంలోనే తొలి "యూత్ క్లైమేట్ యాక్షన్ ఇన్నోవేషన్ సెంటర్" ను హైదరాబాద్ లో స్థాపించనుంది. ఈ అవగాహన ఒప్పందం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరిగిన 9వ యాక్టివేట్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ప్రకటించబడింది. ఈ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ "తెలంగాణ రైజింగ్ నెట్ జీరో మిషన్" లో భాగంగా ఏర్పాటవుతుంది. ఈ సెంటర్, రాష్ట్రంలోని యువతకు గ్రీన్ స్కిల్స్, ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్షిప్ మరియు సస్టైయినబిలిటీ రంగాలలో శిక్షణ, మార్గదర్శకత అందిస్తూ, నెట్ జీరో భవిష్యత్తు వైపు ముందుకు నడిపించింది. 2030 నాటికి 1 లక్ష మందికి పైగా యువతకు గ్రీన్ క్లైమేట్ నైపుణ్యాలపై శిక్షణ.

1,000 స్టార్టప్‌లు, సంస్థలను యువతతో అనుసంధానం. 10,000 వర్చువల్ ఉద్యోగాల సృష్టి. స్పీడ్ (%SPEED - Smart, Proactive, Efficient and Effective Delivery%) ఆధ్వర్యంలో, 1%వీ1దీ% సహకారంతో ఈ ఇన్నోవేషన్ సెంటర్ రాష్ట్రంలోని యువతకు కొత్త అవకాశాలను సృష్టించనుంది. అనంతరం తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ "ఈ భాగస్వామ్యం సమయోచితమైన. ఏఐ, గ్రీన్ స్కిల్స్, ఎంటర్‌ప్రెన్యూర్షిప్‌లను కలిపి తెలంగాణ యువతను భవిష్యత్‌కు సిద్ధం చేస్తుంది. ముఖ్యమంత్రి ఇన్నోవేషన్ దృష్టి ఈ ప్రయత్నంలో ప్రతిఫలిస్తుంది" అన్నారు.

1%వీ1దీ% వ్యవస్థాపకుడు మనవ్ సుబోధ్ పేర్కొన్నారు

# మహిళలు-చిన్నారుల భద్రత విషయంలో రాజీపడేదే లేదు

### -నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: మహిళలు,చిన్నారుల భద్రత విషయంలో రాజీపడేదే లేదని,మహిళల రక్షణ,రక్షణ అనేది సామాజీక బాధ్యతఅని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అన్నారు. హైదరాబాద్ బంజారహిల్స్‌లోని ఐ.సి.సి.సి.ఆడిటోరియంలో సోమవారం మహిళా భద్రత విభాగం పనితీరుపై నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా భద్రత విభాగంలోని మహిళా పోలీస్ స్టేషన్లలో నమోదు అవుతున్న కేసులను ఆరా తీశారు. షీ టీమ్స్,భరోసా, యాంటీ హుమన్ ట్రాఫికింగ్,జువైనల్ తదితర విభాగాల పోలీసు అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి పనితీరును అడిగితెలుసుకున్నారు. అనంతరం మహిళా భద్రత విషయంలో వ్యవహారించాల్సిన తీరుపై దిశా,నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బాధతో పోలీస్ స్టేషన్లకు వస్తారని,వారితో మానవతా ధృక్పథంతో వ్యవహారించాలనిఆయన సూచించారు. అన్యాయం జరిగిందని వచ్చే బాధిత మహిళలకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పించాలన్నారు. కేవలం కేసులు నమోదు చేసి వదిలేయవద్దని,సమగ్రంగా ధర్యాప్తు చేయాలని,పోక్సో,అత్యాచార కేసుల విషయంలో నిర్లక్ష్యంగా వహిస్తే బాధ్యులపై తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మహిళా భద్రతపై అవగాహన కల్పించాలని, చిన్న పిల్లలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, స్వీయ రక్షణ విషయాలు నేర్పాలని ఆయన సూచించారు. ఆపరేషన్ స్మయిల్,ముస్కాన్ అప్పుడే కాకుండా మిగతా సమయాల్లోను వీధి బాలలు,వెట్టి చాకిరి పరిశ్రమల్లో మ్రగ్గుతున్న బాల కార్మికులను రక్షించాలని



ఆయన ఆదేశించారు. ఆడ పిల్లల జోలికివస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, నిందితులపై హిస్టరీ షీట్స్ తెరుస్తామని ఆయన హెచ్చరించారు. వారికి పాస్‌పోర్ట్‌కూడ మంజూరుకాదని,ప్రభుత్వ ఉద్యోగాలు రావని ఆయన స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో నగర అదనపు సి.పి. (క్రైమ్స్) శ్రీనివాస్,డి.సి.పి. (మహిళా భద్రత) లావణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## స్వాతంత్ర్య సమర యోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అడుగు జాడల్లో నడవాలి : వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అడుగు జాడల్లో నడవాలని కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల.వెంకటేష్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు మంగళవారం ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అబ్దుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వెంక టేష్ యాదవ్ మాట్లాడుతూ, అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతం త్ర్య పోరాట సమయంలో జాతిపిత మహాత్మాగాంధీతో కలిసి ఆ పోరాటంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఎన్నో వినూత్న సంస్క రణలు తీసుకుని వచ్చి విశిష్ట సేవలు అందిం చారని తెలిపారు. దేశంలో విద్యారంగ అభి వృద్ధికి అహర్నిశలు పాటు పడ్డారని,మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం నేటి యువత కు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచిం చారు. దేశానికి ఆజాద్ అందజేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీని వాస్, సీనియర్ నేత పిట్టల శ్రీనివాస్, గఫూర్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్, గౌతం నగర్ డివిజన్ ల అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్,నోరి.సత్య మూర్తి, వైనాల ప్రవీణ్, యూసఫ్, సానాది శంకర్,సిరిగిరి రాజు, రాము, బ్రహ్మయ్య, రత్నభూషణ్, ఆశ పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందే విధంగా నడుచుకోవాలి : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ, ఆ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందే విధంగా పాటు పడాలని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం 26వ వార్డు ప్రెసిడెంట్, బౌరంపేట్ ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణని శంభీపూర్ లోని కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జీతయ్య ముదిరాజ్ ను శంభీపూర్ క్రిష్ణ శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు శ్రీశైలం యాదవ్, మల్లేష్, పాల్గొన్నారు.





## పేదల ఆరోగ్య భవిష్యత్తుకు పెన్నిధి సిఎం రిలీఫ్ ఫండ్ : కూన శ్రీనివాస్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్య భవిష్యత్తుకు పెన్నిదిగా ఉంటుందని కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కొండా సుజాత, ఎరగాంధండ్ల వంశీ, రెడ్డి సత్యనారాయణ, నీరుడు ఓంప్రకాష్, మర్గం శంకర్, కొట్టె సులోచనలు గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం తన నివాసం వద్ద కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి మాజీ కౌన్సిలర్ బైరి శివకుమార్ గౌడ్, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బాలప్ప, సాగర్, ఉలిపి శ్యామ్, అరుణ్ కుమార్, రఘు గౌడ్, సంపత్, కృష్ణ, కృష్ణమ నాయుడు, కృష్ణారెడ్డి, లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజాసేవలోనే కొనసాగడానికే ప్రాధాన్యత ఇవ్వాలి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా నిత్యం ప్రజాసేవలోనే కొనసాగడానికే ప్రాధాన్యత ఇవ్వాలని, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం 26వ వార్డు ప్రెసిడెంట్, బౌరంపేట్ ప్యాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడాల భాస్కర్, తాజా మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, బీఆర్ఎస్ పార్టీ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు శ్రీశైలం యాదవ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072